

పుట్టింది పశ్చిమ గోదావరి జిల్లా ధర్మాజిగూడెం. పెరిగింది (కృష్ణాజిల్లా) బంటుమిల్లి, విజయవాడ, కాకినాడలలో. సుమారు నలభై ఏళ్లుగా ఉద్యోగరీత్యా ఢిల్లీ దగ్గరి ఘజియాబాద్, బెంగుళూరు, పూణేలలో నివాసం. వృత్తిరీత్యా ఇంజనీరు-మానేజరు. ప్రవృత్తిరీత్యా పాఠకుడు, యాత్రికుడు, నిరంతర అన్వేషి. జీవితంలో పోటీతత్వానికీ, సూపర్ స్పెషలైజేషన్లకూ వ్యతిరేకి. కథలు, కవితలు, యాత్రారచనలు, సాహిత్యవ్యాసాలు, రూపకాలు, రేడియో ప్రసంగాలు, ఇంటర్వ్యూలు, అనువాదాలు చేసిన బహుముఖీనుడు. జీవితమూ సాహిత్యమూ వేరువేరు కావు- అవి పరస్పర ఆధారితాలు అని గాఢంగా నమ్మిన మనిషి. 'నేనెప్పుడూ ఒంటరినిగాను. నాకు నేనే నిరంతరం తోడు,' అనే దాసరి అమరేంద్రకు మనుషులన్నా ప్రపంచమన్నా జీవితమన్నా శ్రుతిమించిన నమ్మకం.

# ఆత్మీయమ్

సాహితీ కదంబం

**దాసరి అమరేంద్ర**



# Aatmeeyam

*Literary Miscellany*

**Dasari Amarendra**
A-301, Shivam Apts., Plot 14,
Sector-12, Dwaraka, Delhi-110 078
Cell: 98189 82614
email: damarendra53@gmail.com

***Released on***
**14th March 2013**

***Copies available at***
**Visalandhra Book House**
Bank Street, Hyd. and its Branches in A.P.,
**Navodaya Book House,** Kachiguda, Hyd.,
**Navodaya Publishers,** Eluru Road, Vijayawada
**Disa Pusthaka Kendram,** Chikkadpally, Hyd.,
**Telugu Book Shop,** Kachiguda, Hyd.,
**Prabhava,** Pogathota, Nellore

e book: **www.kinige.com.**

Composed & Designed
**Akshara Creators**
Hyderguda, Hyderabad - 500 029.
Ph.: 040-23244088

Printed at
**Charita Impressions**
Azamabad Industrial Area,
Hyderabad. Ph.: 040-27678411.

**₹150.**

జీవనయాత్రలో లభించిన

**లక్ష్మి**

ఉద్భవించిన

సన్నీ, మిన్నీలకు

మామగారు **మాధవరావు-సుశీల**లకు...

# ఈ ఆత్మీయంలో...


| | | | |
|---|---|---|---|
| అనంతయాత్రకు సిద్ధమయి... | కె. శివారెడ్డి | ... | 8 |

**కథలు**

| | | | |
|---|---|---|---|
| 1. | గురి ఎరుగని బాణం | ... | 15 |
| 2. | విజయ | ... | 29 |
| 3. | శేఫాలిక | ... | 41 |
| 4. | పయనాలు | ... | 47 |
| 5. | సారే జహాఁసే | ... | 53 |

**కవితలు**

| | | | |
|---|---|---|---|
| 6. | ఊహావిహంగం | ... | 59 |
| 7. | ప్రేమ | ... | 61 |
| 8. | వీడ్కోలుగీతం | ... | 62 |
| 9. | ఒక చిరు విజ్ఞప్తి | ... | 64 |
| 10. | అవును... మాది పిడివాదమే! | ... | 66 |
| 11. | వెలుగూ-నీడా | ... | 69 |

**రూపకం, నాటకం**

| | | | |
|---|---|---|---|
| 12. | తరతరాల మన సంస్కృతి | ... | 73 |
| 13. | కోర్ట్ మార్షల్ (అనువాదం) | ... | 89 |

**యాత్రా రచనలు**

| | | | |
|---|---|---|---|
| 14. | హిమాలయాల్లో సుమో విహారం | ... | 147 |
| 15. | పూలలోయ పరిమళాలు | ... | 155 |
| 16. | పిండారి ఒడిలో | ... | 163 |
| 17. | మా తల్లి గంగమ్మకు... | ... | 167 |
| 18. | సుహృల్లేఖ | ... | 171 |
| 19. | అమర్‌నాథ్ యాత్ర | ... | 179 |

## అనువాదాలు, ఇంగ్లీష్


| | | | |
|---|---|---|---|
| 20. | సలాం, అమెరికా! | ... | 185 |
| 21. | అనుకోని అతిథి | ... | 195 |
| 22. | ఓ నాయనమ్మ పదచిత్రం | ... | 203 |
| 23. | **In The Shades of The Mahabodhi** | ... | 207 |
| 24. | **Batuku Pustakam** | ... | 219 |
| 25. | **Negotiating Work's Labyrinths** | ... | 227 |
| 26. | **Rewarding Lift** | ... | 229 |


## జీవనపథం


| | | | |
|---|---|---|---|
| 27. | నా బాల్యం | ... | 233 |
| 28. | కథానీరాజనం - ఇంటర్వ్యూ: ఎమ్.ఎల్. మూర్తి | ... | 237 |
| 29. | జ్ఞాపకాలు | ... | 243 |
| 30. | అనుబంధాల, అభిరుచుల కదంబం- నంబూరి పరిపూర్ణ | ... | 281 |
| 31. | అన్నయ్యకు అరవయ్యా?! - దాసరి శైలేంద్ర | ... | 290 |
| 32. | అనురాగాల ఆంతర్యం - శ్రీపతి | ... | 294 |
| 33. | కాకినాడ డమరుకం - చెళ్లపిళ్ల సుబ్రహ్మణ్య శర్మ | ... | 298 |
| 34. | నడిచే నెలబాలుడు - కుప్పిలి పద్మ | ... | 304 |
| 35. | చరైవేతి చరైవేతి - జె. లక్ష్మీరెడ్డి | ... | 308 |

# అనంతయాత్రకు సిద్ధమయి

## కె. శివారెడ్డి

ఈ సుదీర్ఘ ప్రయాణంలో- సమ్మోహభరితమయిన జీవితంలో- ఎంతమంది వ్యక్తులు నన్ను ఆకర్షించారు, ప్రభావం చూయించారు; సృజనకారులు, సృజనకారులు కాని- మామూలు మనుషులు, కవులు, మేధావుల దగ్గర నుంచి మామూలు, అతి మామూలు జీవితం గడిపేవాళ్ల దాకా- ఎంతమంది, ఎంత మంది- వీళ్లందరూ క్రమక్రమంగా నాలో అంతర్భాగమై- ఒక రకంగా ఆరని జ్వాలలై ఇంధనాలై ముందుకు నడిపించారు.

మనిషి ఎప్పుడూ నాకు- ఎడతెగని ఒక పురాణగాథ- అగాథగాథల జలధి- మనిషి ఎప్పుడూ నన్ను నిరుత్సాహపర్చలేదు, సతతం ఆకర్షిస్తూ అన్వేషించమన్నట్టుగానే...

కుటుంబసభ్యుల దగ్గర నుంచి- బాగా దగ్గర వారి నుంచి- దూర దూరంగా వుండే, వెంటాడే- ఒక జ్ఞాపకంగానో, ఒక గురుతుగానో- ఒక అద్భుత రూపకంగా ఎంతమంది మిగిలిపోయారు. తలచుకున్నప్పుడల్లా ఎంతమంది తన్మయుణ్ణి చేయలేదు, 'మనిషంటే యిట్టుండాలి,' అని ఎంతమంది గుర్తు చేయలేదు. జీవితాన్ని యిలా రెండు చేతుల్తో ఎత్తి నోట్లో పోసుకోవాలని ఎంతమంది చూయించలేదు. ఎడ్వర్సిటీలో, క్రైసిస్‌లో, అననుకూల పరిస్థితుల్లో, టెస్టింగ్ టైమ్స్ దేన్నయినా ఎలా ఎదుర్కోవాలో ఎంతమంది చెప్పలేదు. స్ఫురణకు తెచ్చుకున్న మాత్రాన- ఉత్సాహపరచి, ఆనందపరిచి ఎంత మంది ఎగదోయలేదు.

ప్రతి మనిషీ ఒక గ్రంథం- ఎప్పటికప్పుడు కొత్తకొత్త విశ్లేషణలు చేస్తూ, లోలోతుల్లోంచి శోధించి- సాధించే తీరు ఎంతమంది చూయించలేదు. మనుషులంటే నాకొక గొప్ప ఆకర్షణ, టెంప్టేషన్, మృత్యుసమాన సమ్మోహన బాణం-

‘ఇదంతా ఏమిటయ్యా?’ అంటారా!

అమరేంద్ర, దాసరి అమరేంద్ర మనసులో కొచ్చినప్పుడు, ఆయన్ని గురించి నాలుగు వాక్యాలు రాద్దామనుకున్నప్పుడు- కలిగిన సంచలనం, వాక్య సందోహం- కలిసింది తక్కువసార్లే అయినా ఒక లాస్టింగ్ ఇంప్రెషన్ యిచ్చిన, వదిలిన వ్యక్తి ఆయన.

’91 అనుకుంటా, అకాడెమి అవార్డు తీసుకుంటానికి వెళ్లినప్పుడు ఆయనింట్లో కలిసి, సాహిత్యపు సందడి చేయటం- ఆయన, ఆ యిల్లాలు, పిల్లలూ- ఒక చిన్ని ఉద్యానవనం-

ఈయన జీవితాన్ని ఎంత కాన్షియస్‌గా నిర్మించుకుంటున్నాడు- జీవితాన్ని ప్రపంచాన్ని ఒక ఆరాధ్య వస్తువు, కాదు సజీవప్రాణిలా, సర్వ స్పందనల్తో- అమోఘమయిన ప్రేమతో- ఎలా నిర్మిస్తున్నాడు. ఎప్పటికప్పుడు చుట్టుముట్టే యాంత్రికతని బద్దలు చేసే ఒక రహస్య విద్య యేదో ఈయనకి తెలుసు.

జీవితంలో ఎలా మునిగాడో, సాహిత్యంలో అలా మునిగి- ఒక నిరంతరాన్వేషణ- లేకపోతే ఆ తిరుగుళ్లేమిటి- స్కూటర్ మీద లోకాన్ని చుట్టట మేమిటి- ఏమిటీ Roaming with hungry heart- అమరేంద్రని చూసినపుడు ఒక unrestతో వున్నట్టు కాక, ఒక జ్వలనంలా- ఒక శోధనాయాత్రాచిత్తుడిలా-

జీవితాన్ని మథించటం అంటామే- అది చేస్తూ పోతున్నట్టు- కథలు రాశారు, కవితలు రాశారు; నాటకాలు, రూపకాలు రాశారు; సాహిత్య వ్యాసాలు, సమీక్షలు రాశారు. అతిముఖ్యమయిన యాత్రారచనలు చేశారు. అనువాదాలు చేశారు, ఇంటర్వ్యూలు చేశారు.

యింత బహుముఖంగా విస్తరించుకున్న జీవితం ఆయనది.

తన కుటుంబ కమ్యూనిస్టు నేపథ్యం- బహుశ అది పెద్ద పాత్ర వహించింది. under current గానూ, dricving force గానూ పనిచేసింది. ప్రపంచం పట్ల, మనుషుల పట్ల, ప్రకృతి పట్ల, తనను తాను మగ్నం చేసుకునే తత్వాన్ని అది అందజేసిందనిపిస్తుంది.

ఇది నా impression- అమరేంద్ర గురించి నేనిన్నాళ్ల నుంచి ఏమనుకుంటున్నానో...

తనెక్కడున్నా నలుగురిని పోగుజేసి- సాహిత్యపు సందడులు చేయటం- ఒక బృందగానాన్ని ఆలపించటం- జీవితాన్నలా ఒక అద్భుతమయిన రాగంలా ఆలపిస్తూ వస్తున్నాడు.

అతను నిశ్చలనంగా వున్నట్టు కనపడ్డా- లోలోపల నిరంతర చలనశీలతతో కదిలిపోతున్నాడేమో-

బహుశ అమరేంద్ర మీద, కథారచయిత్రి దాసరి శిరీష మీదా కమ్యూనిస్టు కార్యకర్త, కళాకారిణి వారి అమ్మగారి ప్రభావం గొప్పది. ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ వాళ్లిద్దరినీ షేప్ చేసింది ఆమె ప్రభావమేననుకుంటా-

జీవితాన్ని ఒక సవాలుగా స్వీకరించి, ఆమె పోరాటం చేశారు. She has set an example. మనుషులు నన్ను అమోఘంగా ఆకర్షించేది యిక్కడే- surrender గారు, submit గారు నిరంతరం యుద్ధమే... బహుశ యుద్ధం చేసే వాడికి ఆనందం యుద్ధం చేయటంలోనే వుండి వుంటుంది.

అమరేంద్రకి అరవైయేళ్లు నిండిన సందర్భంగా వస్తున్న ఈ పుస్తకం- ఆత్మీయమ్- దీన్నే సెలబ్రేట్ చేస్తుంది.

Life is nothing, but celebration- కష్టాలూ, కన్నీళ్లూ, దుఃఖాలూ, ప్రేమలు, ఆత్మీయతలు, అనుబంధాలు, అనురాగాలు, అన్నీ సమస్త సంక్షోభాలతో- జీవితం ఒక పండగ- జీవితం ఒక పండగని, సంబరం అని- బతికినన్నాళ్లు దాన్ని సెలబ్రేట్ చేసుకుంటూ ఆనందించాలని- బహుశ సాహిత్యం సారాంశమేమో-

యిన్ని అంశాలతో, బహుముఖీనంగా బతకటం- ఆస్వాదించటం, ఆమోద యోగ్యంగా, ఆరోగ్యంగా జీవించటం ఒక అద్భుతమయిన కళ, కవిత.

ఈ అరవై సంవత్సరాలు నిత్యనూతనమయిన పద్యాన్ని రాస్తూ వున్నారు అమరేంద్ర-

*వేల అడుగుల ఎత్తున*
*విమానం వీపు మీద పవళించి*
*పక్షుల్ని పలకరించాలని వుంది*
*మబ్బులతో మాట్లాడాలని వుంది*
*గగనపుటంచుల దాకా వెళ్లాలని వుంది*

*రుతుపవనాలపై స్వారీ చేస్తూ ఖండాంతరాలు వెళ్లాలని వుంది*
*సూర్యకిరణా లను పట్టుకుని ఎగబ్రాకి*
*విశ్వపు పొలిమేరలు చేరాలని వుంది*
*ఆ విశ్వమంతటా వ్యాపించి, వ్యాపించి*
*నా ఉనికిని కోల్పోవాలని వుంది*

అదీ అమరేంద్ర ambition, తీరని desire.

'ప్రేమ' అనే ఇంకొక కవితలో-

లోకంలోని అన్ని అందాలు, ఆనందాలు
తమకోసమే సృజించబడ్డాయనిపిస్తేనూ
విశ్వ రహస్యాలూ, వేదాంతసారాలూ
తమ అనుబంధంలోనే నిక్షిప్తమై ఉన్నాయనిపిస్తేనూ
సందేహమెందుకు
రాగోదయమయిందన్నమాట

*life piled on life*
*were all too little to me*

అని అంటాడు Tennyson.

*One equal temper of heroic hearts*
*made weak by time and fate*
*but strong in will*
*to strive, to seek, but not to yield'*

-Tennyson.

మరో వెయ్యేళ్లు బతకాలని వుంది. నిజమే
అనంత జీవనసాగరాన్నీ, సంగీత సాహిత్య జలధుల్నీ
మధించాలని వుంది
జీవనామృతాన్ని జుర్రుకోవాలని వుంది
ఒక జీవితకాలం సరిపోదు కదా
కనీసం మరో వెయ్యేళ్లయినా కావాలి కదా
ఇదో అనంతయాత్ర

అనుక్షణికపు జీవితాన్ని
పరిపూర్ణంగా అనుభవించాను గదా

అందుకనేనా- అమరేంద్రా! యీ కలయికలూ, ఈ సంబరాలూ!

అమరేంద్ర నాకు- ఆయనే అన్నట్టు 'గడ్డిపూలపై జిలుగులు విరిసే మంచు బిందువు'

**ఇందుకా బతుకునిచ్చిన భూమాతా, వందనాలు.**

మట్టిలోంచి పైకి లేచి, రెండు చేతుల్లా రెండు దళాలు చాచి, సూర్యుని కేసి చూస్తున్న చిన్ని మొక్క- అమరేంద్ర.

*2 మార్చి 2013, హైదరాబాద్*



కేతు విశ్వనాథరెడ్డి
కె. శివారెడ్డి
జె. లక్ష్మిరెడ్డి
వాసిరెడ్డి నవీన్
కుప్పిలి పద్మ
చెళ్లపిళ్ల సుబ్రహ్మణ్య శర్మ
అక్షర సీతలకు

కృతజ్ఞతలు

# గురి ఎరుగని బాణం

చాలాకాలం తర్వాత శ్రీకాంత్ నుంచి ఉత్తరం వచ్చింది. అందులోని విషయాలూ అభియోగాలూ నన్ను ఆశ్చర్యపరచాయి. అయోమయంలో పడవేశాయి.

మాది నూజివీడు దగ్గర చింతలపల్లి. దిగువ మధ్యతరగతి కుటుంబం. పేరుకు కృష్ణాజిల్లానేగానీ డెల్టా ప్రాంతాలలోలాగా మాకు నీటిసదుపాయం లేదు. పంటలన్నీ వర్షాధారం, దైవాధీనం.

హైస్కూలు దాటేదాకా చింతలపల్లి చుట్టుపక్కలే గడిపాను. ఎలిమెంటరీ చదువంతా ఊరి పాక బడిలో సాగింది. ఇంట్లో గారాబాల మధ్య ఎప్పుడు బళ్ళో చేరానో సరిగ్గా గుర్తే లేదు. రెండో క్లాసులోననుకొంటాను, సంవత్సరం మధ్యలో- ఆ క్లాసుకున్న ఏకైక టెక్స్ట్ పుస్తకం పారేసుకొన్నాను. నాలుగయిదు రోజులు మాస్టారి కంటబడకుండా ఆ పాక నిట్రాటి వెనక నక్కి కూర్చున్నాను. చివరికో రోజున ఆయన కంట పడనేపడ్డాను. చెవి పట్టుకొని బయటకు లాగి పిర్రమీద ఒక్కటి అంటించి- 'పుస్తకం ఏదిరా?' అని గదిమారు. 'పోయింది' అని బెక్కుతూ చెప్పాను. క్షణం ఆలోచించి 'ఊ సర్లే ఎలానూ కొత్తది కొనుక్కోవాలి గదా. ఆ ఏడుపేదో మూడో క్లాసుదే కొనుక్కొని అక్కడే తగలడు,' అన్నారాయన. మూడో క్లాసుకు కూడా ఆయనే టీచరు. అలా నా ప్రమేయం లేకుండానే రెండు నుంచి మూడుకు హైజంప్ చేసేశాను.

మా పక్క ఊళ్ళోనే హైస్కూలుంది. మధ్యలో పొలాలు, చెరువు, ఓ దిగుడు బావి, చింతలతోపు... నా హైస్కూలంతా చీకూచింతా లేకుండా గడిచిపోయింది. సెలవలు వచ్చాయంటే స్నేహితులమంతా కలిసి ఊరూ వాడా ఏకం చేసేవాళ్ళం. చెరువులో ఈతలు, చేపలు పట్టడం, చింతలతోపులో కోతికొమ్మచ్చి, గాలిపటాలు, వెన్నెల రాత్రుళ్ళలో ఉప్పాట, అట్లతద్ది రోజుల్లో ఉయ్యాలలు, శీతాకాలపు చలిలో భోగిమంటల కోసం గొబ్బెమ్మలు- ఆ గొబ్బిళ్ళ కోసం తెల్లవారుఝామునే ఆవుపేడ వేట. ఆడపిల్లల ఆటలు- మగపిల్లల ఆటలు అన్న తేడా లేకుండా ఊళ్ళో అన్ని ఆటల్లోనూ నేనే. పరీక్షలొచ్చాయంటే అందరం కలిసి తెల్లవారుఝామునే హరికేన్ లాంతరు వెలుగులో చదువుకొనేవాళ్ళం. అలా ఆడుతూ పాడుతూ హైస్కూలు చదువు ముగించాను. మంచి మార్కులే వచ్చాయి.

మా కుటుంబాలలో హైస్కూలు చదువే గొప్ప. అది దాటి నేను గానీ మా వాళ్ళు గానీ ఎప్పుడూ ఆలోచించనేలేదు. కానీ ఎస్సెల్సీలో మంచి మార్కులే వచ్చేసరికి ఆలోచించవలసి వచ్చింది. నూజివీడు కాలేజీలో పీయూసీలో చేరాను. పిల్లకాలువ లోంచి మహానదిలో పడ్డట్టు అనిపించింది. ఎలిమెంటరీ స్కూలు హైజంపుల పుణ్యమా అని పీయుసీలో చేరేనాటికి నాకు పదిహేనేళ్ళే. అందరిలోకీ చిన్నాడిని. అయినా ఆ సంవత్సరం చదువు సజావుగానే సాగింది. లెక్కలూ ఫిజిక్సూ కెమిస్ట్రీ- గ్రూపు నాది. ఆ సబ్జక్టులు నచ్చాయి. క్లాసులో మనసు పెట్టి వినేవాడిని. పాఠాలు బాగా ఒంటబట్టేవి.

నూజివీడు చేరడంతో నా ఆలోచనాపరిధి పెరిగింది. పేపరు చూడటం అలవాటయింది. రాజకీయాలు అర్థం కాసాగాయి. అరవై ఏడులో కాంగ్రెసుకు చావు తప్పి కన్ను లొట్ట పడడం గమనించాను. వార్తాపత్రికలతో పాటు మా కాలేజీ లైబ్రరీలో ఉన్న పుస్తకాలూ ఆకర్షించాయి. గురజాడ మధురవాణితో అక్కడే పరిచయం. కొడవటిగంటి కథలు చదివాను. నచ్చాయి. శ్రీశ్రీ మహాప్రస్థానం, కోడూరి కౌసల్యాదేవి, యుద్దనపూడీ పరిచయం అయ్యారు. వాళ్ళకన్నా ముప్పాళ రంగనాయకమ్మ ఆకట్టుకొంది.

అప్పటిదాకా నేను చూసిన సినిమాలను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. నూజివీడు పుణ్యమా అని సినిమాలు ఒంటపట్టాయి. వాటిల్లో మంచీ చెడుల విచక్షణ మెల్లగా కలగసాగింది. 'కంచుకోట' కన్నా 'సుమంగళీ', 'సుమంగళి' కన్నా 'సుడిగుండాలు' నచ్చసాగాయి. బాపూ తీసిన 'సాక్షి' చూసాను. 'వారెవా! సినిమా అంటే ఇలా ఉండాలి' అనిపించింది.

మా కాలేజీలో కొంతమంది చదువే ఏకైక లక్ష్యంగా గడిపేవాళ్ళు. వాళ్ళను చూస్తే భయం, సిగ్గు. పెద్ద చదువుల గురించీ, మెడిసనూ ఇంజనీరింగుల గురించీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1594**

* * *